# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.13.11.2025.**

**400 కోడికత్తులు, తయారీ యంత్రం పట్టివేత- ముగ్గురు అదుపులోకి**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ కమిషనరేట్ పరిధిలో గౌరవనీయ పోలీస్ కమిషనర్ శ్రీ S.V. రాజశేఖర్ బాబు, IPS గారి ఆదేశాల మేరకు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ B. లక్ష్మీనారాయణ గారి ఆధ్వర్యంలో, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ Y. ప్రసాదరావు గారి పర్యవేక్షణలో, తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కే. గిరిబాబు, విస్సన్నపేట సబ్ఇన్స్పెక్టర్ శ్రీజి.రామకృష్ణ, విస్సన్నపేట పిఎస్ఐ శ్రీ K. ఉమామహేశ్వర్ రెడ్డి తదితర సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా విస్సన్నపేట గ్రామంలో అక్రమంగా కోడి కత్తులు తయారు చేస్తున్న నడకుదురు సర్వేశ్వరరావు, జవ్వాజి సురేంద్ర, నడకుదురు చంద్రశేఖర్ లు నిర్వహిస్తున్న కొలిమిపై రైడ్ చేసి, మొత్తం 400 కోడి కత్తులు మరియు కత్తులు తయారు చేసే మోటార్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై సంబంధిత చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసు నమోదు చేయబడింది. పోలీస్ అధికారులు తెలియజేసినదేమనగా — ఇటువంటి అక్రమ కోడి పందేలలో పాల్గొనడం, కోడి కత్తులు తయారు చేయడం, అమ్మడం లేదా ఉపయోగించడం చట్ట విరుద్ధం. ఈ విధమైన అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు

* * *